కుమారి

"అమ్మాయ్! అన్నయ్య ఈ సాయంత్రం వస్తున్నాడే" అన్న నాయన సందేశం వినగానే సునీతి ఎగిరి గంతులేసినంత పనిచేసింది. ఇంతకీ ఆ సునీతి ఎవరో అనుకోనేరు...... నేనే......ఆ సునీతిని......మరి మా అన్నయ్య...... అదీ ఒక్కగా నొక్క అన్నయ్య వస్తున్నాడూ అంటే సంతోషం కాదూ మరి......అయితే ముందు మా అన్నయ్యను మీకు పరిచయం చేయాలా? అయితే వినండి......పేరు రాజశేఖరం—బి. ఇ. ఆఖరి సంవత్సరం విశాఖపట్నంలో చదువుతున్నాడు. క్రిస్మస్ సెలవలకుగాను వస్తున్నట్లు 'వైర్' ఇచ్చాడు......ఇదీ సంగతి.

ఆరోజు సాయంత్రం చీకటి పడేవేళకు అన్నయ్య రావడం, తర్వాత కుశల ప్రశ్నలు వగైరా తతంగం పూర్తి కావడం జరిగిపోయింది......

ఆ మరుసటిరోజు ఉదయాన్నే......

"అన్నయ్యా, ...అన్నయ్యా" "అబ్బ! ఎంత పిలిచినా పలకడేం. ఎనిమిది కావస్తున్నా ఇంకా లేవలేదా ఏంటి?" అనుకుంటూ గబగబా మెట్లు ఎక్కి పైకి వచ్చి అన్నయ్య గదిలో అడుగు పెట్టి చూద్దునుగదా. . . . .

తదేక దీక్షతో అన్నయ్య ప్రక్క ఇంటివైపు కిటికిలోంచి చూస్తున్నాడు.

తలుపు దగ్గరే నిలబడి......అలా అన్నయ్య చూడడాన్కి కారణమేంటూ అని ఆలోచించ...... ఎంత బుర్ర బద్దలు కొట్టుకున్నా తోచి చావందే!

'అన్నయ్యా' మళ్ళీ పిలిచా.

అబ్బే! లాభంలేదు! మనిషి ఈ లోకంలో ఉన్న ట్లులేడు. . . . .ఇక కోపం ఆపుకోలేక భుజం మీద ఒక్క చరుపు చరుచుదామని దగ్గరకువెళ్ళి చెయ్యెత్తేటప్పటికి. . . . .ఎత్తిన చెయ్యి ఎత్తి నట్టే ఉండగా......ఆశ్చర్యానికి నోరు తెరువవలసి వచ్చింది......

అసలు సంగతి......

శశి, అంటే మా కాలేజీ అమ్మాయి—ఇంకా ప్రక్కింటి అమ్మాయి అంతకంటె ముఖ్యంగా నా ప్రాణానికి రెండింతలయిన నా స్నేహితురాలు.... వాళ్ళ పెరటిలో నిలబడి విరజాజులు కోసుకూం టూంది......ఓహో! ఇదన్నమాట అబ్బాయిగారు నిర్విరామంగా తిలకించేది......పాపం ఇంకా వివరాలు ఏమి తెలియవనుకుంటాను......అపుడే చెప్పకుండా నాటక మాడదామన్న 'ఐడియా' తట్టింది! 'ఎక్స్ క్యూజుమి డిస్టర్బ్ చేస్తున్నా' అన్నా.

ఒక్కసారి ఉలిక్కిపడి వెనక్కు తిరిగి నేనెక్కడ గ్రహించానో అని తడబడుతూ, "ఏంటి చెల్లాయ్! విశేషాలు? రాత్రి ప్రయాణ బడలికవల్ల త్వరగా నిద్రపోయా కదూ' అన్నాడు......తడబాటు కప్పి పుచ్చుకోడానికేనే ఈ ఖబుర్లు అని తెలుస్తూనే ఉంది. నేను కూడా ఏమీ తెలియనిదానిలా "అది సరేగాని అన్నాయ్! అమ్మ స్నానానికి రమ్మంటుంది ముందు అంతా పూర్తి చేసుకుని తర్వాత తీరుబడిగా మాట్లాడుకుందాంలే" అనేసి క్రిందకు వచ్చేసా!

మాకూ సెలవలే గనుక తీరుబడిగా ఆ సాయం త్రం అన్నయ్యా, నేనూ అలా కాలువగట్టుకి బయలుదేరాం......అలా ప్రశాంత వాతావరణంలో నడుస్తూంటే ఎంతో హాయిగాఉంది......... ఎప్పుడూ ప్రకృతిని వర్ణిస్తూ......ఇంత చక్కని సృష్టిని చేసినందుకుగాను దేవుణ్ణి తెగ పొగుడుతూ ఉండే అన్నయ్య ఈసారి ఇంత మౌనంగా నడుస్తూంటే నాకే ఆశ్చర్యంగా ఉంది......అయినా సంగతి కాస్త ఊహించ కలిగాను. . . . . .

"పాపం! చాల దీర్ఘంగా ఎవరి గురించి ఆలోచిస్తున్నావు? ఆ అదృష్టవంతురాలు ఎవరో నేను తెలుసుకోకూడదా అన్నయ్యా?" ఎంత సీరియస్‌గా అడుగుదామనుకొన్నా శశి జ్ఞాపకం వచ్చేటప్పటికి నవ్వు వచ్చింది.

"అబ్బ ఊరుకోవే! మహా కనుక్కున్నావుగాని! నోరు మూసుకుని కూర్చో"

అబ్బో శృతిమించి రాగాన పడుతుంది! వ్యవహారం......ఈ మాత్రానికి అలా తిరిగివద్దామని పిలవడం ఎందుకో......కోపం వచ్చింది......కానీలే నా సహాయం అడక్కపోడులే అని మౌనంగా ఊరుకున్నా. . . . . .

ఉదయం ఎనిమిది గంటలు దాటుతూన్నా ఇంకా క్రిందకు దిగలేదు. అమ్మా, నాన్నా, నేనూ 'టిఫిన్' తినడానికని కూర్చుని అన్నయ్య వస్తాడని ఎదురు చూస్తున్నాంగాని ఇంకా రాకపోవడంతో నేనే పైకి వెళ్ళవలసి వచ్చింది. సంగతి కాస్త ముందుగానే ఊహించ కలిగాను గనుక నెమ్మదిగా తలుపుచాటునుండి తొంగిచూచా. అనుకున్నదే..... కిటికీ దగ్గరే తిష్ట........మరీ ఇంత అన్యాయమా?

> నాగపూర్ ఆంధ్రవిద్యార్థి సంఘంవారు నిర్వహించినపోటీలో మూడవ బహుమతి పొందిన కథ

ఇంతకీ అవతల ఏం జరుగుతుందోనన్న కుతూహలం! ప్రక్క గదిలోకి వెళ్ళి కిటికీగుండా చూద్దునుగదా! నా కళ్ళను నేనే నమ్మలేకపోయాను...... శశి......అబ్బ......ఎంతో అమాయికంగా కన్పించే శశి కిటికి దగ్గరలో కూర్చుని ఏదో పుస్తకం చదువుతూ (అలా నటిస్తూ) మధ్య మధ్య ఇటువైపు దృష్టి సారిస్తుంది......

ఇదా సంగతి... ఓ(ప్రోత్సాహం బాగానే ఉందన్న మాట!! నాకూ ఓ మాంచి కథా వస్తువు దొరుకుతుంది... ఇద్దర్ని ఏడ్పించాలి!!

ఏమీ ఎరగనట్లు అన్నయ్య గదికి వెళ్ళి 'టిఫిన్'కి రమ్మంటూ క్రిందకు తీసుకొని వెళ్ళాను.

ఆ రోజే.....

"అన్నయా! ఈ రోజే 'అశోక్‌లో' మాంఛి పిక్చరు వచ్చింది! 'మ్యాటినీ' కి వెళ్దామా"అని అడిగా.

"అబ్బ! నాకేం పని లేదనుకున్నావా? చెల్లీ.. ఇక నిన్ను తీసుకుని బయలు దేరాలి సినిమాకి"

"అవునులే నన్నెందుకు తీసుకుని వెళ్తావు! ఆ ప్రక్కింటి అమ్మాయిని అయితే తీసుకెళ్తావుగాని"

"ఊరుకో తల్లీ నీకో దండం పెడ్తాగాని.. నాన్న వినగలరు...ఇవన్ని ఎప్పుడు గమనించావో?"

"అవును పాపం నీవు చెప్తే గాని తెలియదు గదూ ఇంతకీ నన్ను సినిమాకి తీసుకెళ్తున్నట్లేనా?"

ఇద్దరమూ హాలు దగ్గరికి వెళ్ళేటప్పటికి శశి, వాళ్ళ చిన్న తమ్ముడు కన్పించారు. ఇక అన్నయ్య ఈ ప్రపంచంలో లేడు...

'తనెంతో అదృష్టవంతుడననీ, లేకపోతే తను వచ్చినప్పుడు ఆ ప్రక్కింటి అమ్మాయి రావాలా, తన అదృష్టం కాకపోతే, అనుకుంటున్నాడు గాని నేనే శశిని వాళ్ళ తమ్ముణ్ని వెంట బెట్టుకుని రమ్మన్నానని ఏం తెలుసు? ఇంతకీ శశికి కూడా తెలియదు నేను అన్నయ్యతో వస్తానని.. అసలు నేను చెప్పిన కట్టు కథ నేను చుట్టాలింటికి వెళ్తున్నానని అక్కడినుండి తిన్నగా సినిమా హాలుకి వచ్చేస్తానని, అక్కడ కలుసుకుందామని చెప్పాను..

శశిని చూడగానే "హల్లో శశి" అంటూ దగ్గరకు వెళ్ళటంతో అన్నయ్య ఆశ్చర్యానికి అవధులు లేకపోయాయి.. " ఆ అమ్మాయితో పరిచయముందా చెల్లాయికి" అని అనుకొని ఉంటాడు.

ఇటు శశికి నామీద కోపం... చెప్పింది ఒకటి చేసింది ఒకటని కాబోలు! అయినా నా పథకం అమలు పర్చాలి కదా!

ఇద్దర్ని ఒకరినొకరికి పరిచయం చేయాలి.

"మా అన్నయ్య రాజశేఖరం బి.ఇ. ఫైనల్"

"మా ఫ్రెండ్ శశి బి.ఏ. ఫస్ట్"

"నమస్తే"

"నమస్తే"

ఇద్దరి బిడియమూ చూస్తూంటే నవ్వు వచ్చింది. గదులనుండి కిటికీల ద్వారా చూపుల ప్రసారాలు చేసినపుడుమరి ఈ బిడియం ఎక్కడకు పోయిందో?!

టికెట్లు కొనుక్కొని లోపలికి వెళ్ళాం... సినిమా మొదలయింది.

"అన్నయ్యా! అసలు సినిమా చూడటానికి వచ్చావా? లేక.... అసలు మీతోబాటు హాల్లోకి రాకుండా ఇంటికి వెళ్ళవలసింది. నాదే బుద్ధి తక్కువ... ఇద్దరికిద్దరు ఇలా తయారయ్యి నా ప్రాణం తీస్తున్నారు. మీ కామెంటరీ కాస్త కట్టి పెట్టండి.."

"సునీ ఏంటి బాబూ మరీ అలా మాట్లాడుతావు" నెమ్మదిగా గొణిగింది శశి.

అన్నయ్య అసలు విన్నాడో లేక జవాబివ్వకూడదను కున్నాడో గాని ఏమీ మాట్లాడలేదు..

సినిమా కంటే వీళ్ళిద్దరి 'ఫార్స్' బాగుంది అనుకున్నా.. ఆ పిక్చరు గురించి ఒకటే విమర్శలు ప్రారంభించారు....

సినిమా అయి పోయింది.. గాని వాళ్ళు కబుర్లలో పడి ఇదేమీ గుర్తించినట్లు లేరు....

ఇక నవ్వు ఆపుకో లేక గట్టిగా నవ్వేసా... ఒక్కసారి ఉలిక్కిపడి అటు ఇటూ చూచి హాలు ఖాళీ అయ్యిందని గ్రహించుకున్నారు...

"ఇక లేవండి! లేకపోతే ఫస్ట్ షో కూడా చూద్దామనుకుంటున్నారా?"

ఆ రాత్రి ఇద్దరికీ నిద్ర పట్టి ఉండదనీ.. మరీ ముఖ్యంగా అన్నయ్యకి గ్యారంటీగా చెప్ప గల్ను.

ఎందుకంటే .... ఆ మరుసటి రోజు ప్రొద్దున 9 గంటలు అవుతున్నా అన్నయ్య ఇంకా నిద్రావస్థలోనే ఉన్నాడు. నాన్నగారు కోప్పడ్డంతో లేపుదామని వెళ్ళా.

"అన్నయ్యా లే అన్నయ్యా తొమ్మిది అయి పోయింది!"

ఎంతకూ లేవడే ఖర్మ...

"ఏమండోయి రాజశేఖరంగారూ కాస్త లేస్తారూ" నిద్ర దులుపుకొని ఉలిక్కిపడిలేచాడు..

పాపం శశి పిలుస్తున్నట్లు కలగని ఉంటాడేమో.

ఉత్తమ చికిత్స

ఏ కారణముల చేతనైనా ధాతునష్టం చెంది, దాంపత్య సౌఖ్యం అనుభవించ లేనివారు వెంటనే 15 నయాపైసల స్టాంపుతో సంప్రదించండి :

డా. ఎ. పూర్ణచంద్రరావు, N.D.F.N.F-U. (Ceylon)
సెక్సు స్పెషలిస్టు,
నాగేశ్వరరావు పంతులు రోడ్, పూర్ణాపిక్చర్సువద్ద, గాంధినగరం, విజయవాడ-3

I.T.L.

విటారెంజ్

నారింజ సువాసనతో కూడిన టానిక్

విటారెంజ్ యొక్క నారింజ రుచి పిల్లలకెంతో ప్రీతికరము.

సహజమైన ఆరోగ్యంతో బిడ్డలు పెరిగేటందుకు అత్యావశ్యకమైన ఎ, సి & డి విటమినులతో నిండియున్నది.

తయారీ:
ది మైసూర్ ఇండస్ట్రియల్ అండ్ టెస్టింగ్ లేబొరేటరీ లిమిటెడ్
బెంగళూరు-3

I.T.L.

* మద్రాసు సేల్సు డిపో : 35/37, తంబుశెట్టి వీధి, మద్రాసు-1.
* బెంగుళూరు సేల్సు డిపో : 71/4, అవ్వాట్ శ్రీనివాసాచార్ వీధి.
* ఆంధ్రప్రదేశ్‌కు సెల్లింగు ఏజెంట్లు : మెసర్స్. వెంటిలెక్స్, సికిందరాబాదు.
* హుబ్లి & కర్నాటకకు సెల్లింగ్ ఏజెంట్స్ : మెసర్స్ కర్నాటక్ & దక్కన్ ఏజెన్సీస్, హుబ్లి.

విరిసిన విరజాజులు

నేను కనబడేటప్పటికి ఉసూరుమన్పించింది—అలవాటు ప్రకారం కిటికీ వైపు దృష్టి సారించి .. ఫలితం లేక పోగా మరీ నీరు కారి పోయి.. ఆ విసుగంతా నా మీద కనబరుస్తూ "ఏంటీ కొంపలంటుకు పోయినట్లు అరుస్తున్నావని?" తిట్టుకుంటూ 'బాత్‌రూం' కి బయులు దేరాడు అన్నయ్య.

ఆ రోజు సాయంత్రం గంటన్నర మేకప్ అయిన తర్వాత... అన్నయ్య నా దగ్గరకు వచ్చి "చెల్లీ నేనలా బజారు వైపు వెళ్తున్నా.. నీకేమన్నా కావాలా"

ఓహో ఎప్పుడూ లేంది క్రొత్తగా అడుగుతున్నాడే.. లంచమన్న మాట అనుకొని పైకి:

"అన్నయ్యా ! ఓ జార్జెట్టు చీర కావాలి. ఎంత కాలంనుంచో ఆశగా ఉంది" అన్నా.

పాపం.. కళ్ళు తేలవేసి ఏదో అనబోయేలోగా,

"పట్టేదేలే.. ఎందుకంత భయపడతావు... ఏమీ అక్కర్లేదు కాని నీ ప్లాన్ పాపం నాకు తెలియదను కుంటున్నావా నాయనా వెళ్ళిరా! నీవు కోరినట్లుగానే శశిని ఈ సాయంత్రం అయిదు గంటలకు రమ్మని చెప్పి వచ్చా... తప్పక వస్తానంది."

అన్నయ్య మొహం వెలిగి పోయింది.

అన్నయ్యకు నాకూ ఇంత సన్నిహితత్వం చూస్తే ఆశ్చర్యంగానే ఉండొచ్చు గాని దానికి కారణం ఉంది. ఇంట్లో అమ్మ నాన్న, నేను అన్నయ్య తప్ప ఇంకెవరూ లేరు.. ఇక కబుర్లు చెప్పుకోవాలంటే చిన్నప్పటి నుండి మేమిద్దరమే ఉన్నాము. అదే విధంగా అన్నా చెల్లెళ్ళ కంటే ఎక్కువగా స్నేహితుల్లా, సరదాగా కబుర్లు చెప్పుకొనే వాళ్ళం ... అందుకనే అన్నయ్య అంటే నాకు భయంకంటే ప్రేమా,అభిమానమూను!

ఎక్కడికయినా వెళ్తే రాత్రి ఏడున్నరకు గాని రాని అన్నయ్య ఆ రోజు అయిదు గంటలకే వచ్చేసాడు. అదీ పూల పొట్లంతో సహా..

"అన్నయ్యా ఈ మధ్య క్రొత్త అలవాట్లు అబ్బుతున్నాయే! పువ్వులు తెమ్మని ఎన్ని సార్లు చెప్పినా మర్చి పోయేవాడివి.. ఈ సారి అడగకుండానే తెచ్చావే"

"ఆ... కనిపిస్తే కొనాలన్పించింది కొన్నా"

పొట్లం విప్పి చూస్తే రెండు విరజాజి దండలున్నాయి....

"ఇదా సంగతి. శశికి విరజాజులు యిష్టమని పట్టుకొచ్చావు కదూ! అవునులే! నా యిష్టాయిష్టాలతో నీకేం? రెండూ శశికే యివ్వవుగానిలే! గాని యింతకీ నీ శ్రమ దండుగ శశి రావడం లేదు.." ఏడ్పించాలని అన్నా ఇక అన్నయ్య మొహం చూడాలి ట్రాజెడి సినిమా ఆఖరు సీనులోని 'హీరో' గుర్తుకు వచ్చాడు.

అదే సమయానికి శశి అడుగు పెట్టింది.

ముగ్గురమూ కలిసి పైకి వెళ్ళి అన్నయ్య గదిలో కూర్చున్నాము. ఇక నా ఉనికిని కూడ గమనించకుండా కబుర్లలోకి దిగారు... నిజం చెప్పొద్దూ నాకు భలే చిరాకేసింది "శశి నాతో మాట్లాడడానికా—లేక కేవలం మా అన్నయ్యతో మాట్లాడడానికేనా నీవు వస్తు!"

రాజకీయాలు, సినిమావార్తలు, కాలేజీ చదువులూ ఇలా సాగుతున్నాయి వాళ్ళ సంభాషణలు.. నేను అక్కడ కూర్చున్నందుకు గాను మొక్కుబడిలా అపుడపుడూ నాతో మాట్లాడారు... అంతే..

నా హెచ్చరిక అదీ పది సార్లు చేయగా ఇక చీకటి

పడి పోతుందన్న సంగతి గమనించి "అరే! ఎంత త్వరగా సమయం గడిచి పోయిందే" అనుకుంటూ ఇద్దరూ ఒకరినొకరు చూచుకున్నారు!

"వెళ్ళి వస్తానండీ" అంటూ శశి వెళ్ళి పోయింది.

ఉదయం లేస్తూనే "సౌసాల్ పహలే ముఝే తుంసే ప్యార్ థా"

అన్నయ్య గదినుండి కూనిరాగం విన్పిస్తుంది. ఆశ్చర్యం... హిందీ పాటలంటే ఇష్టం లేని (అసలు సంగతి అర్థం కాక) అన్నయ్య ఆ పాట పాడుతున్నాడంటే (పాడడమేంటో గాని ఖూని అంటే బాగుంటుంది) క్రితం రోజు శశి మాటల సందర్భంలో తనకు హిందీ పాటలు ఇష్టమని చెప్పడమే కారణం!

'ఎక్సలెంట్' అంటూ అన్నయ్య గదిలో అడుగు పెట్టా— పాట ఠక్కున ఆగింది.

'నాయనా! నీ ప్రావీణ్యతకుమెచ్చాంగాని ఆ తప్పుడు రాగాలు కట్టబెట్టి కాస్త రక్షించు బాబూ మమ్మల్ని"

ఇక ఆ రోజు 'ఇంగ్లీష్' పాటలకు బదులు దాదాపు దినమంతా హిందీ పాటలే వచ్చాయి మా రేడియోలో. కథ మహా జోరుగా నడుస్తోందే....

ఇక చెప్పాలంటే ఇటువంటి విశేషాలు ఆ పదిహేను రోజుల్లో ఎన్నో జరిగాయి!

సెలవలు అయిపోవడంతో అన్నయ్య దిగాలు పడిపోయాడు.. ఇల్లు వదలలేక వెళుతున్నట్లు... అసలు సంగతి శశిని వదలలేక..

ఇక శశి సంగతీ అలాగే ఉంది...

అన్నయ్య వూరికెళ్ళిన మూడు రోజులకే నాకో ఉత్తరం వ్రాసాడు. ఎన్నడూ లేంది ఇంత ప్రత్యేకంగా నాకు.. అదీ వెళ్ళిన మూడు రోజులకే ఉత్తరం రావటం అంటే ఎలా ఉంటుంది? అయినా నా అనుమానం దృఢం అయ్యింది. ఉత్తరం అంతా శశి గురించే ... పాపం శశికి వ్రాసే ధైర్యం లేక ఇలా సతమత మవుతున్నాడా అన్నాయ్! శశి అభిప్రాయమేంటో నేను కనుక్కొని వ్రాయాలట! బాగుంది.. పిరికి వేషం..

శశి కూడ నన్ను అడగడానికి తటపటాయిస్తూనే "మీ అన్నయ్య నీకు ఉత్తరం వ్రాశాడా మనీ" అని అడిగింది.

"ఏమ్మా తల్లీ ఎప్పుడూలేంది ఇంత శ్రద్ధగా ఆరాలు తీస్తున్నావు? కొంపదీసి ఏమయినా...... ఆ......జాడ్యం పట్టుకుందేంటి?" ఎగతాళి చేసా.

"పోదూ! నీకంతా అలాగే ఉంటుంది" బుంగ మూతి పెట్టింది.

"అహ పాపం అలాగా అయితే ఉత్తరం వచ్చింది చూపించమంటావా? అంతా తమరి గురించేలే!"

"నాకేం అఖ్ఖర్లే! నీ ఉత్తరం నా కెందుకు?" కోపం ప్రకటించింది శశి.

"ఏం నీకు వ్రాయలేదనా ఈ కోపం—మరి అమ్మాయిగారి అనుజ్ఞ అయితే ఇంక అన్నయ్యకేనా అభ్యంతరం?" ఆరాలుతీసి దాని మనస్సు కనుక్కొ గలిగా......

"అబ్బ వూరుకుందూ! అన్నీ నీకే కావాలి" నవ్వు దాచుకోడాన్కి ప్రయత్నిస్తూ అంది...... గాని దాని కళ్ళల్లోని అర్థం ఇట్టే గ్రహించుకున్నా.....

అన్నయ్యకు టూకీగా విషయాలన్నీ వ్రాశా......

నాలుగు రోజులు తిరగకముందే ఇంకో ఉత్తరం అన్నయ్య దగ్గరినుండి వచ్చింది. విప్పిచూస్తే నా కవరులో ఇంకొక కవరు. . . . ఇంకెవరికి? పెద్ద సస్పెన్స్ మీకుకాని, నాకుకాని లేదనుకోండి.

శశి ఇంటికి ఏదో వంకబెట్టుకుని వెళ్ళి నెమ్మదిగా కవరు అందించాను.

ఇక దాని మొహం చూడాలి. సిగ్గుతో కంది పోయింది......అక్కడనుండి పరుగెత్తుకొని తన గదిలోకిపోయి తలుపు వేసుకుంది......

"హారనీ ఆఖర్కి నన్ను కూడ మర్చిపోయి— అక్కడే వదిలేసి పారిపోయిందే......చివర్కి నేనే నన్నమాట పరాయి దాన్నవుతా......

నవ్వుకుంటూ ఇంటికి వచ్చేసా!

మరి తర్వాత కథ ఎలా జరుగుతుందోనని కనిపెడుతున్న నాకు ఏమీ తెలియలేదు!!

"జవాబిచ్చావా" శశిని అడిగా.

"వూ" అంది అంతే!

ఏంటీ అమ్మాయి అపుడే ఇలా తయారయ్యింది! అపుడే పరధ్యాన్నమా? ఇంతకీ చూద్దాం అన్నయ్య రిప్లైనా చేతిలో పడదా అనుకున్నా కాని ఎన్ని రోజులయినా ఆ జాడ కనబడలేదు......

అతను : బుక్కింగు క్లార్కు గారూ! మీరు చిల్లర యివ్వటంలో పొరబాటు యిచ్చారండీ?

బు. క్లార్కు : ఏయ్! టిక్కట్టు తీసుకున్నప్పుడు చూచుకోలేక పోయావా! యిప్పుడు వీలు లేదు. వెళ్లు. వెళ్లు.

అతను : అయితే పోతానండీ! యీ వేళ పావలా డబ్బులు మిగిలాయనుకొంటూ.

గాలిబీబి (పొన్నూరు)

శశి చెప్తుందిలే అసలు విషయం అనుకుంటే లాభం శూన్యం అయ్యింది. అపుడే గుంభనంగా తయ్యారింది......ఎంత యిటు 'ఫ్రెండ్'నయినా అటు చెల్లినయినా నాతో అంత 'ఫ్రీగా' ఎలా చెప్తారులే! కాస్త 'సీక్రెసీ ఎండ్ ప్రైవెసీ' ఉండాలి గాబోలు ప్రేమికులకు!!

అయినా వూరుకొనే రకాన్నా! ఆరా తీసా! కరెస్పాండెన్స్ ఎలా సాగుతూందోనని!! ప్రేక్టికల్స్ వల్ల ఈమధ్య శశిని—సరిగ్గా కలుసుకోలేకపోయా!

ఆఖర్కి పట్టేసా......

శశి క్లాసుమేటు మరి ఫ్రెండూ అయిన జయ హాస్టల్లో ఉంటుంది. ఆ అమ్మాయికి ఏం కల్లబొల్లి ఖబుర్లు చెప్పిందోగాని ఆ అమ్మాయి కేరాఫ్‌ని నడుస్తుంది కథంతా......

అదీ ఎలా పట్టగలిగానంటే......

ఓరోజు మా క్లాసుమేటు భారతిని కలుసుకుందామని హాస్టల్‌కి వెళ్ళాను. సరిగ్గా అదే సమయానికి 'పోస్ట్‌మేన్' రావడంతో హాస్టల్ అమ్మాయిలంతా 'లెటరు బోర్డు' మీద దండెత్తడాన్కి సిద్ధంగా ఉన్నారు.....భారతి అక్కడే ఉండడంతో నేనూ అక్కడికే వెళ్ళా. జయ కూడ అక్కడే ఉంది. సరిగ్గా జయ ఏదో కవరు తీసుకోబోయే టప్పటికి ఆ కవరుమీద వ్రాతను సులభంగా పోల్చుకోగలిగాను. అన్నయ్య చేతివ్రాత......అదీగాక శశిపేరు కేరాఫ్ జయ అని ఉండడంతో నా కింకా ఏ అనుమానమూ మిగలలేదు......

కాస్సేపు అయిన తర్వాత ఏమీ తెలియని దానిలా జయ 'రూమ్'కి వెళ్ళి "జయా! శశికేదయినా ఉత్తరం వచ్చిందా? ఎక్స్‌పెక్ట్ చేస్తున్నానంది?" వచ్చిందని జయ సమాధానం విని......

"అయితే ఇలా ఇవ్వు తనకు ఒంట్లో బాగో లేక ఈరోజు కాలేజీకి రావడంలేదు. ఇంటికి వెళ్ళినపుడు ఇచ్చేస్తాను" అన్నా.

మేమిద్దరమూ గాఢ స్నేహితులమని జయకు తెలుసు గనుక మాట్లాడకుండా ఇచ్చేసింది.

ఇంతవరకూ సవ్యంగానే జరిగిపోయింది కదా అనుకున్నా......

కాలేజి గేటు కన్పించేలా చెట్టుక్రింద స్థలం చూచుకుని శశికోసం ...... ఎలుకకోసం పిల్లిలా......కుందేలుకోసం సింహంలా ఎదురు చూస్తున్నా......

శశి రావడం గమనించా.....

"శశీ......శశీ" పిలిచా.... వచ్చింది.

"ఏమండీ తమరి దర్శనం ఈ మధ్య మరీ కరువై పోయింది ...... అంతరాచ కార్యాలేంవెలగబెడుతున్నారో తెలుసుకోవచ్చా"

"మొదలు బెట్టడమే ముష్టి యుద్ధంలా ఉందే" అంది ఏదో పెద్ద విట్టులా.

"అది సరేగాని మర్చిపోయావే అనుకో..... పాపం, మా అన్నయ్యను అన్యాయం చేస్తున్నావే?"

ఏమీ మాట్లాడకుండా మౌనం దాల్చింది వంగనాచిలా......

"శశీ! ఈరోజు నీకోటి తెచ్చా కావాలా?" అన్నా.

"ఏంటి?"

"చెప్పుకోచూద్దాం?"

"ఏమో బాబు నాకెలా తెలుస్తుంది?"

"అవును! మరి చాల అమాయకురాలివిగా!"

"అబ్బ! విసిగించక చెబ్దూ!"

పుస్తకంలో పెట్టిన కవరు తీసి చూపా......

దానిమొహం రంగులు మారిపోతూంది...... కనీసం నాకు కవిత్వం వచ్చినా ఆ ఘట్టంమీద ఓ పద్యం వ్రాసిపారెద్దును.

ఆఖరికి ఆశ్చర్యం వగైరా. . . . . ల నుండి తేరుకుని "ఎలా వచ్చింది నీ చేతికి?" అంటూ కవరు లాక్కుంది. . . . .సంగతంతా వివరించా....

ఉత్తరం చదువుకోడం పూర్తయిన తర్వాత అసలు సంగతి చెప్పింది......

వీళ్ళిద్దరూ కలసి తమాషాచేసి నన్ను ఆశ్చర్యపరుద్దామనుకున్నారట......అసలు సంగతి—వాగుడు పిట్టనుకదా ఇక్కడ ఇంట్లో చెప్పేస్తానని భయపడ్డారో......మొత్తానికి వాళ్ళ సంగతి పట్టేసా.... వీళ్ళనే ఆడించి చూడాలన్న ఉబలాటం!!

35వ పేజీ చూడండి

"శశీ నిన్ను చూస్తే జాలి వేస్తోందే! అనవసరంగా మా అన్నయ్యతో నీకు పరిచయం కల్పించి నీకు దుఃఖాన్ని తెచ్చిపెట్టిన దాన్నవుతున్నా!"

"ఏంటి సునీ నీ వనేది?" అర్థం కానట్లు చూసింది.

• "అవును శశి మీ స్నేహం ఇంతవరకు పోతుం దని నేననుకోలేదు. చ్చ్! ఇప్పుడు ఏమనుకొని ఏం లాభం! మా అన్నయ్యకూ, మా అత్తయ్య కూతురు రాణికి ఎప్పుడో స్థిరపడిపోయింది అన్నయ్యకు కూడా ఆ అమ్మాయి అంటే చాల ఇష్టం—మరి అన్నయ్య నీతో ఇలా ఎందుకు చేస్తున్నాడో?" డ్రామాల్లో రెండు మూడు పార్ట్లు నటించినందుకుగాను ఆ నటన ఇపుడు మహా బాగా పనికి వచ్చిందనుకున్నా.

దాని మొహం చూస్తూంటే నాకు భలే జాలిగా ఉంది. అయినా తమాషాగా ఉంది!

"నిజమా సునీ! ఇదంతా! అంతా నాటకమేనా? ఇంత మోసమా?" శశి కళ్ళల్లో నీళ్ళు తిరుగుతున్నాయి.

నాకో ప్రక్క జాలీ...... ఓ ప్రక్క నవ్వు.... ఏం చేయాలో తోచక చస్తున్న సమయంలో నన్ను రక్షించడానికే అన్నట్లు మా 'బోటనీ' లెక్చరరు అటుపోతూ ఏదో పని ఉందంటూ నన్ను పిల్చింది......బ్రతికించావ్ భగవాన్! అనుకుంటూ "శశీ! అట్టే మనసులో పెట్టుకొని బాధ పడకు. . మళ్ళా నేను కలుస్తా" నని చెప్పేసి మా లెక్చరరుని వెంబడించా ..

రెండు వారాలు శశిని తప్పించుకుని తిరిగా .... బహుశా అన్నయ్య వ్రాస్తే ఉత్తరాలకి జవాబివ్వడం మానేసి ఉంటుంది.......ఇంకా నా 'ప్లాన్' ప్రకారం జరగవలసింది చాల ఉంది. . .అన్నయ్యకు ఇంత కాలానికి మరలా నేను జ్ఞాపకం రాకపోను..... నా సహాయం కావలసి ఉండకపోదు అనుకుంటున్నా......అంతలోనే పోస్ట్‌మేన్ ఉత్తరం (ఇంకెవరినుండి) ఇచ్చాడు

అయితే అయ్యగారు దారిలోకి వచ్చారన్నమాట! ఉత్తరంలోని సారాంశం .అన్నయ్య వ్రాసిన (ఈ రెండు వారాల్లో) నాలుగు ఉత్తరాలకీ శశి నుండి జవాబులేదు .. .కారణం బోధపడదు. అందుకని ఆ విషయాల ఆచూకీ భారం నామీద వేశాడు. చివరిగా "చిన్నిదానినయినా నన్ను సహాయం అడుగుతున్నందుకు అదోలా ఉందట!"

మొత్తానికి నా ప్లాన్ 'సక్సెస్' అయ్యింది. లేకపోతే వాళ్ళ తెలివి తేటలు నాకు చూపిస్తారా? ఆఖరికి ఆ తమాషా ఏదో నేనే తేల్చి పారేస్తానుగా. ఎలుకకు ప్రాణసంకటమయితే........ఏదో పాత చింతకాయ పచ్చడి సామెత గుర్తు వచ్చింది.

ఆ మరుసటిరోజే శశిని గాలించి పట్టుకున్నాను......చూచి ఆశ్చర్యపోయా! ఎంతగా మారిపోయింది పిచ్చిపిల్ల! అపుడే అంత వైరాగ్యం పట్టుకుందేంటి? నాకు మాత్రం నవ్వు ఆగడం లేదు.

రానంటూన్నా బలవంతంగా 'కేంటీన్'కి తీసుకెళ్ళా—ఎవరూ లేని చోటు చూచుకుని అక్కడ కూర్చున్నాము.

"నీకో శుభవార్త" అన్నా.

"యిక అదొక్కటే తక్కువ" అంది జాలిగా.

విరిసిన విరజాజులు

15 వ పేజీ తరువాయి

"మా అన్నయ్య మూడు రోజుల్లో రాబోతున్నాడు?"

ఏ మార్పూలేదు .....ఇంకా ఆ విషయాలు తనకెందుకూ అన్నట్లు!

"శశీ......చిట్టితల్లి కోపగించుకోనని ఒట్టేయి! నీకో సంగతి చెప్తా" కొంచెం కుతూహలం కల్గినట్లుంది. . . .

'ఒట్టేస్తున్నా, చెప్పు' అంది.

"శశీ ఆరోజు నీకు చెప్పిందంతా తమాషాకే! మీ వ్యవహారం ఎలా ఉంటుందోనని ఓ ఊపు ఊపి చూద్దామనుకున్నాను. బాబోయ్! అనుకున్న దానికంటె ఘాటుగా ఉందే తల్లీ మీ". . నమ్మనట్లుగా టపటప లాడించింది కనురెప్పల్ని.

అన్నయ్య ఉత్తరం చూపాను ..సంగతులు వివరించాను. అసలు ఇంతవరకూ మాకు ఓ అత్తయ్యలంటూ ఈ భూమ్మీద లేదని చెప్పాను కావాలంటే ఋజువు చేస్తానన్నాను.. ..ఇలా ఆ సంగతులు ఈ సంగతులు చెప్పి మామూలు మనిషిని చేసాను. బాగా శశిని నవ్వించేను......నేనూ

అందమైన అమ్మాయి : మాకు దొంగల భయం లేదు.

అబ్బాయి : ఎందుకని ?

అమ్మాయి : మా యింటి చుట్టూ ఎప్పుడూ కొంతమంది గూర్ఖాల్లా తిరుగుతూ ఉంటారు.

రత్నపిరన్ (పుంగనూరు)

నవ్వేశాను , నా ప్లాన్ 'సక్సెస్' అయ్యింది అదే నాకు కావలసింది ...

ఆ రాత్రే అన్నయ్యకు రమ్మనమని ఉత్తరం వ్రాసి మరుసటిరోజు 'పోస్ట్' చేసాను.

మూడోనాటికి అన్నయ్య ప్రత్యక్షం!!

ఇంట్లో అందర్కీ ఆశ్చర్యం!!

చెప్పా పెట్టకుండా వచ్చేడేంటా అని! అసలు సంగతి తెలిసినదాన్ని నేను .... సూత్రధారిణిని నేనేగా మరి!

అసలు ఇటు అమ్మకి నాన్నకు శశి కోడలుగా రావడం ఇష్టమేనని—అటు శశి తలిదండ్రులకు కూడ అన్నయ్య అల్లుడవడమంటే అదృష్టంగా భావించుకుంటారని తెలుసు గనుకనే ఈ 'ప్లాన్' అంతా ధైర్యంగా 'వర్క్ అవుట్' చేయగలిగా......

అన్నయ్య వేరేగా తీసికెళ్ళి అడిగాడు అసలు సంగతి ఏంటి అని. . .

"కూపీలన్నీ తీయక ముందు నాకేం బహుమానం ఇస్తావ్" చెప్పు అని నిలదీశా!

"అబ్బ! వూరుకో చెల్లీ! నీకున్నది చీరల పిచ్చేగా... పట్టుచీర కొని పెడతాలే" అన్నాడు......

"అదీ అలా దారిలోకి రా" అని అసలు సంగతి చెప్పుదామంటే భయంగా ఉంది. అయినా ఎలాగోలా "శశి" అని మొదలుబెట్టేలోపున శశీ అక్కడకు వచ్చేసింది....!

"ఏంటి నా గురించి మాట్లాడుకుంటున్నారు?" అంది.

అన్నయ్యే అందుకున్నాడు—"అవును నీ గురించే ఎందుకు మామీద అంత అలక్ష్యం కల్గిందో నని"

"ఆ సంగతి సునీకేం తెలుసుగాని నన్నడగండి" "ఇంతకీ మీ అత్తయ్య కూతురు రాణి ఎలా ఉంది?" నవ్వు ఆణుచుకుంటూ అడిగింది.

"ఏంటి శశి నీ వనేది?" అన్నయ్యకు ఆరాటం నాకు భయం......నవ్వూ".......

"అయితే సుని మీకీ విషయాన్ని చెప్పలేదన్న మాట! చూడండి అన్యాయంగా మీకో అత్తయ్య కూతురు ఉందని సృష్టించి నా ప్రాణం తీసింది . .. అయినా నేనెలా నమ్మానో... ..ఎంతయినా స్నేహితురాలుకదా నమ్మించి గొంతుకోసే రకం !" ఇద్దరూ నవ్వేసారు నాకూ భయం తగ్గి నవ్వేసాను.

"అంతా బాగానే జరిగిందికాని అసలు సంగతి విన్నారా?"

"మీ సంగతి అమ్మకు చెప్పేసా?"

"అ.. య్యా....బా .. బో....య్ .. ." అన్నయ్య మంచంమీదనుండి ఎగిరి కుర్చీలోపడ్డాడు .

"అబ్బ! సునీ చేసేవన్నీ కొంటెవేషాలే!" శశి విసుక్కుంది.

"పూర్తిగా వినండి పెద్దల సంప్రదింపులు జరిగిపోయాయి... ఇక నిశ్చితార్థం చేసుకోవడం లేపేను. . ఇక ఎటొచ్చి శశి . అహా. . కాబోయే మా వదినగారు ఈ ఒక్క సంవత్సరమూ అన్నయ్య చదువు పూర్తి కావడంకోసం వోపిక పట్టాలి" నమ్మీ నమ్మని స్థితిలోనే ఉంటూ చిరునవ్వులు చిందించుకున్నారు

"అయితే ఆగండి ఇంకొక్క సంగతి" అరిచా.

"ఇంకా ఏంటి?" ఇద్దరూ ఒకేసారి ప్రశ్నించారు .

"నేను మిమ్మల్ని ఇంత బాధ పెట్టినందుకుగాను నాకు తప్పక శిక్ష విధించాలి. నేను అందుకు అర్హురాల్ని అర్హురాల్ని" సినిమా డైలాగు వల్లించా. ..

"అబ్బ! నీ హాస్యానికేంగాని కాస్తపోయి కాఫీ పట్టుకురావే చెల్లీ"

"ముందు నే నడిగింది చెయ్యండి—చెయ్యండి" అంటూ నాటక ఫక్కీలో నిలబడ్డా. . ..

"అలా అయితే కథ వ్రాయి అదే నీకు శిక్ష" అంది జవాబుగా శశి.

"అవును గుడ్ ఐడియా" అన్నయ్య వంతపాట.

"చంపేసారు కథ....... కొంపదీసి మీమీద వ్రాయమన్నారు కాదు"

"అవునవును మామీద వ్రాసెయ్ చెల్లీ! అమ్మోయ్ ఎందుకొచ్చిన బాధ మామీద వ్రాయకూ.... ..అయినా నీకు ఏడుపు కథలు తప్ప ఇంకోటిరావుగా......అప్పుడేదో నీకథ 'జీవితం' అనుకుంటాను.....ఉట్టి ఏడ్పు మొహంలా ఉంది . . .అవంటేనే చిరాకు....."

"అలా అన్నావూ....మీమీదే ఖచ్చితంగా వ్రాస్తాను—గాని ఈసారి కామెడీనే భయపడకండి....." అని హామీ ఇచ్చా....

దాని పర్యవసానమే ఈ కథ ★